




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం | 10 ఆగస్టు 2025 | పేజీలు 8





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# లేఅవుట్ రెగ్యులరైజేషన్ అవగాహన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అనది కార లే-అఔట్స్ యజమానులకు ప్లాట్ల యజమానులకు లే అవుట్ రెగ్యులరైజేషన్ అవగాహన కార్యక్రమం బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం మందిరంలో లే-అవుట్స్ యజమానులకు గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమలే అవుట్ క్రమబద్ధీకరించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 134 ను ఎంఎ, యుడి శాఖ ద్వారా ఎల్ ఆర్ ఎస్ స్కీంను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ సంవత్సరం జూన్ 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ పొందినటువంటి ప్లాట్లు దరఖాస్తు చేసుకున్న యడల భవన నిర్మాణ అనుమతులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా సులభత ప్రయోజనం కలిగిస్తున్నా మన్నా రు. ఈనెల 26న ఎల్ఆర్ఎస్ స్కీమ్ ప్రారంభమవు తుందని 90 రోజుల లోపు ప్లాట్ యజమానులు ఆన్లైన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మౌలిక వసతులు పురపాలక సంఘం ద్వారా కల్పించబడతా యన్నారు. ఎంతో కాలం నుండి పరిష్కారం పొందని ప్లాట్లకు క్రమబద్ధీకరించుటకు సువర్ణ అవకాశమన్నారు. అనధికార లే అవుట్ లో క్రియావిక్రయాలు చేసుకున్న ప్లాట్ లను ఎల్ఆర్ఎస్ స్కీమ్ ద్వారా క్రమబద్ధీకరించు కున్న ట్లయితే బ్యాంకుల నుండి రుణం పొందవచ్చునని తెలియజేశారు. బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, వైస్ చైర్మన్, ఇంచార్జ్ సంయుక్త జాయింట్ కలెక్టర్, డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్ ,ఆర్.డి.డి మధు, బుడా ప్లానింగ్ ఆఫీసర్ శోభన్ బాబు, పట్టణ ప్రణాళిక విభాగ అధికారి మల్లికార్జున రావు,బాపట్ల రేపల్లె డీపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎల్.టీ.బిలు పాల్గొన్నారు.



## ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ప్రత్యేక అధికారి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పిల్లలకు మరియు పెద్దలకు జలుబు, ఒళ్ళు నొప్పులు, జ్వరం లాంటివి సూచనలు కనబట్టినట్లయితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలని లేకుంటే సంబంధిత మంచి ప్రైవేటు వైద్యుల దగ్గరికి వెళ్ళండి కానీ ఆర్ఎంపి వైద్యుల వద్దకు వెళ్ళకండి ప్రమాదాలు కొని తెచ్చుకోకండి అని ఫిషరీస్ ఇన్చార్జి జెడి మరియు నిజాంపట్నం మండల ప్రత్యేక అధికారి గాలిదేవుడు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం నిజాంపట్నం సందర్శించి పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు తో కలిసి నిజాంపట్నంలో ఉన్న నాలుగు సత్సవాలయాల గ్రామ ప్రజలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి పరిస ప్రాంతాల శుభ్రత మరియు ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేదంటే దోమలు వ్యాప్తి చెంది మనుషులపై ప్రభావం చూపుతాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా వారి వారి ఇంటి పెరట్లో ఉన్న తొట్టులలో,డ్రమ్ములలో,నిలిచి ఉన్న నీటిని బయటకు పంపించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## రోడ్డు పక్కనే ఉన్న చెత్తను తొలగించండి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పారిశుధ్యం మెరుగు పర్చాలి లేకుంటే గ్రామంలో అంటు వ్యాధులు విజృంభించే పరిస్థితి నెలకొంటుంది అంటూ జిల్లా అధికారులు పంచాయతీ కార్యదర్శులకు సమావేశాలు నిర్వహించి పలుమార్లు సూచనలు, ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారుల ఆదేశాలను ఖాతరు చేయకుండా మండలంలోని అడవులదీవి మేజర్ పంచాయితీ అయినప్పటికీ పంచాయితీలో పారిశుద్ధ్య లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. అడవులదీవి నుండి రేపల్లె, మరియు కూచినపూడి వెళ్లే ప్రధాన రహదారుల కోతు వేటు దూరంలో డంపింగ్ యార్డ్ ఉన్నప్పటికీ ఆ యార్డులో పడవేయాల్సిన చెత్తను ప్రధాన రహదారుల పక్కనే చెత్తను పడవేయటంతో అవి రోజులు తరబడి ఉండటంతో కుళ్ళి దుర్వాసన వెదజల్లుతుందని స్థానిక ప్రజలు మరియు పాదచారలు ఆరోపిస్తున్నారు. అసలే గ్రామాలలో విశ్వ జరాలు వచ్చి ప్రజలు ఆందోళనకు గురి అవుతుంటే దీనికి తోడు ప్రధాన రహదారుల వెంబడి తడి పొడి చెత్త రోడ్లు వెంబడి ఎక్కడ పడితే అక్కడ వేస్తూ భయంతోనకు గురిచేతున్నారని అధికారులు స్పందించి రోడ్డు పక్కనే ఉన్న చెత్తను తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆ ప్రాంతవాసులు కోరుచున్నారు.

## ఇంటింటి సర్వే జరపాలి: ఎంపిడివో




అద్దంకి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ సాధారణ సమావేశం కాలానుగుణ వ్యాధులు ప్రబలుతున్న నేప ధ్యంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిరంతరాయంగా, సమర్థవం తంగా జరపాలని ఎంపీడీవో బి.సింగయ్య అన్నారు. మండల పరిషత్ షాధారణ సమావేశం శనివారం ఉదయం ఎంపీపీ అవిశన జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవో సింగయ్య మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతున్నందున మండలస్థాయి అధికారులెవరూ సాధారణ సెలవులు ఉపయోగించరాదన్న కలెక్టర్ సూచన అందరూ పాటించాలన్నారు. పారిశుధ్య సమస్యలు గుర్తించినపుడు సంబంధిత శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు. ఏఓ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అందుతుందని, వివిధ సమస్యల కారణంగా అందని వారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీవో ఐఎస్ఎన్.కోటేశ్వరి, ఉద్యానశాఖాధికారి ఎస్. దీప్తి ఆరోగ్యవిస్తరణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## అపర ధన్వంతరి యల్లాప్రగడ



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్:అలోపతి మందులను సహజంగా ఇంగ్లీషు మందులు అంటుంటారని వాటిలో అతి కీలకమైన మందులు కనుగొన్నది మన అచ్చ తెలుగు వాడైనా యల్లాప్రగడ సుబ్బారావు అని ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ క్లినిక్ వ్యవస్థాపకులు ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన యల్లాప్రగడ సుబ్బారావు 77వ వర్ధంతి సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ సుబ్బారావు ఫోలిక్ ఆమ్లం యొక్క నిజస్వరూపాన్ని కనుగొన్నారన్నారు. బసోనికోటినికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనుగొని క్షయ బోధకాలు టైఫాయిడ్ పాండు రోగం స్ప్రూ (కంఠసర్పి) వంటి ప్రాణాంతక వ్యాధులను రూపుమాపారని ప్రపంచంలోనే తొలిసారిగా టెట్రాసైక్లిన్ యాంటీబయాటిక్ అరియోమైసిన్ కనుగొన్నారని తెలియజేశారు. ఈ సభలో కీర్తి వెంకట్, ఎం జాకబ్, మద్రి మాల్యాద్రి రావు, కస్తూరి శ్రీనివాసరావు, దగ్గుమల్లి శామ్యూల్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కే కాళిదాసు తదితరులు యల్లాప్రగడ సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .

## ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ క్షేత్రములో కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి శ్రావణ పూర్ణిమ సందర్భంగా శుక్రవారం లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేకం జరిగింది. అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక స్వామి సుబ్రహ్మణ్య స్వామి వార్లకు నారికేళఫల సమర్పణ తదనంతరం 5 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు లక్ష తమలపాకుల పూజ కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా ఒంగోలుకు చెందిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితుల అర్చకులు ఉభయదాతలను భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రావణమాసం శ్రావణ శుక్రవారం విశేషమైన పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికీ సహాయ కమిషనర్ మదమంచి తిమ్మానాయుడు నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## శారీరక మానసిక ఉల్లాసానికి కరాటే దోహదం



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: విద్యార్థులు నిత్య జీవితంలో క్రమ శిక్షణతో పాటు జ్ఞాన సముపార్జనకు మానసికంగా, శారీరకంగా కదులుతూ ఉండాలని ఏపీ స్టేట్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు లూథర్ మిల్టన్ శాస్త్రి అన్నారు. బాపట్ల విజయలక్ష్మీపురం లోని రోటరీ క్లబ్ కళ్యాణ మండపంలో వై ఎన్ ఆర్ మార్షల్ అకాడమీ( బాపట్ల) ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్స్ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు వైఎన్ఆర్ మార్షల్ అకాడమీ డైరెక్టర్ యర్ర. నాగేశ్వర రావు అధ్యక్షత వహించారు. బాపట్ల స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం నిర్వాహకులు పిన్ని బోయిన శ్రీమన్నారాయణ సభానిర్వహణ చేశారు. సభలో లూథర్ మిల్టన్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు శారీరక దారుఢ్యం పెంచుకోవడం తోపాటు రక్షణ కోసం కరాటే లో నైపుణ్యం పెంచుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్స్ లో ప్రతిభ చూపిన ఐదుగురికి బ్లాక్ బెల్ట్ లు, నలుగురికి బ్లూ , ఇద్దరికీ ఆరంజ్, పదిమందికి ఎల్లో బెల్టులు, సర్టిఫికెట్లను సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు లూథర్ మిల్టన్ శాస్త్రి తదితరులు ప్రధానం చేశారు. సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కరాటే మాస్టర్ నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సభలో రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు, రోటరీ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి: ఎస్సై శివకుమార్

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిపాలెం టోల్ గేట్ సెంటర్ లో శనివారం వాహనాలను చందోలు ఎస్సై వెంకట శివకుమార్ తనిఖీ చేశారు. వాహనాలకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటోలో ప్రయాణించే టప్పుడు ఎక్కువ మందిని ఎక్కించరాదని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా చేస్తే ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. అతని వెంట సిబ్బంది ఉన్నారు.

## కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయాలి: తన్నీరు సింగరకొండ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జిల్లా కౌన్సిల్ సమావేశం విజయ వం తం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నా రు. ఈనెల 9న జరగవలసిన జిల్లా కౌన్సిల్ సమావేశం అనివార్య కారణా లవల్ల పదో తారీఖున జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ జల్లి విల్సన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న కౌన్సిల్ జిల్లా కౌన్సిల్ సభ్యులందరూ సకాలంలో తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ రిపోర్టు, ఒంగోలు వేదికగా రాష్ట్ర మహాసభ, జిల్లా సమగ్ర అభివృద్ధి కి ఉద్యమం, విద్యుత్ ఉద్యమం, ఇళ్ల స్థలాల కేటాయింపుకు ఉద్యమం ఇతర ఇతర ప్రధాన అంశాలపై ఎజెండా రాష్ట్ర కార్యదర్శి తెలియజేస్తారన్నారు.



## సిత్తు బొమ్మ శిబిరాలపై దాడి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎవరైనా అసాంఘిక కార్యాలపాలకు పాల్పడిన యెడల పేకాట, సిత్తు 'బొమ్మ, గంజాయి, మత్తు పదార్థాలు స్టేషన్ పరిధిలో బహిరంగంగా నిర్వహించిన యెడల సహించేది లేదని అడవులదీవి ఎస్ బత్తుల బాబురావు హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం పాతూరి గ్రామం మడ అడవులలో సిత్తు బొమ్మ ఆడుతున్న శిబిరంపై దాడి చేయగా ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్దనున్న 20వేల 50 రూపాయల నగదును స్వాధీన పలుచుకున్నట్లు ఎస్సై బాబురావు తెలియజేశారు.

సూర్య www.suryaa.com



# గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో డిఆర్వో ఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గిరిజన సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించినట్లు డిఆర్ఓ బి.చిన ఓబులేసు చెప్పారు. శనివారం ఒంగోలులోని గిరిజన భవనంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో డిఆర్ఓతో పాటు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్, గిరిజన వీరుల చిత్రపటాలకు వీరు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గిరిజన హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇటీవల పుల్లలచెరువు మండలం నరజాముల తండాలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల విషయంలో అటవీశాఖ అధికారులు అభ్యంతరం తెలపడంతో ఆయా భూములపై హక్కులను నిర్ధారించేందుకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రత్యేకంగా సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. గిరిజన ఆవాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలను జిల్లా యంత్రాంగం తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, గిరిజన హక్కులు, సంక్షేమ సంఘాల నాయకులు పేరం సత్యం, యాకసిరి నాగరాజు, ఆర్. సైదా నాయక్ , కత్తి బుజ్జమ్మ, ఇండ్ల సుజాత, కే.సేవ్యా నాయక్ , చెవుల అంజయ్య, నిమ్మల ఈదన్న, బానావత్ వెంకటేష్ నాయక్, యాకసిరి జాలయ్య, ఎం.బాలు నాయక్, బి.మంతన్న, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## భర్త చేతిలో భార్య దారుణహత్య



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి భార్యను భర్త అతి కిరాతకంగా గొడ్డలితో నరికి చంపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మీదకు ఏల్చూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కల్లూరి శుభమును భర్త మీది బాబు గొడ్డలితో నరికి హత్య చేసినట్లు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన కల్లూరి సూరిబాబుకు అదే గ్రామానికి చెందిన సుబ్బమ్మకు 20 సంవత్సరాల క్రితం వివాహం కాగా సుమారు 10ఏళ్ళ నుండి మనస్పర్ధలతో విడివిడిగా ఉంటున్నారు. హతురాలు సుబ్బమ్మ తన సోదరుడు గేరా ఆంజనేయులు ఇంటి వద్ద స్థలం కొనుక్కుని ఇల్లు నిర్మించుకుని ఉంటుంది. శుక్రవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో భర్త మేరీ బాబు హతురాలు ఇంటి ఆరుబయట నిద్రి స్తుండగా వెళ్లి దుర్భాషలాడి గొడ్డలితో అతి దారుణంగా నరికాడు. స్పందించిన స్థానికులు మృతురాలని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలు సోదరుడు గేరా ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్సై ఎం పట్టాభిరామయ్య తెలిపారు.

## శివం శరణాలయంలో అన్సర్ జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: పుట్టినరోజులను ఆర్భాటంగా చేసుకునే ఆనవాయితీ నుండి సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సాగించడం అభినందనీయమని డాక్టర్ సీతారామయ్య అన్నారు. షేక్ అన్సర్ భాష జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుపైగా శివం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలుతో పాటు నిస్వార్ధంగా ప్రతిరోజు ప్రతినిత్యం అనాధలకు యాచకులకు పేదలకు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా ఒంగోలు నగరంలో 300 మంది పేదలకు పౌష్టి కారంతో కూడిన భోజనం అందించారు. ఈ సేవ కార్యక్రమంలో అయినా బత్తిన ఘణ శ్యామ్, తాతా ప్రసాద్, కార్పొరేటర్ మలగా రమేష్, ఎంపీ పిఏ ఓగిరాల వెంకట్రావు, బాలకృష్ణ, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, కిట్టు, అన్సర్ మిత్రులు పాల్గొన్నారు.

## ఏబిఎం ఆస్తులను పరిరక్షించాలి

గంగవరపు భాస్కర్‌రావు, జె.దేవానందం

మార్కాపురం, మేజర్‌న్యూస్: అన్యాక్రాంతమైన ఎ.బి.ఎం ఆస్తులను తిరిగి సాధించాలని, ఆస్తుల పరిరక్షణకు పోరాటం ఉధృతం చేయాలని మార్కాపురం బాప్టిస్ట్ ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె. దేవానందం పిలుపునిచ్చారు. మార్కాపురం పట్టణంలోని స్థానిక సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో శనివారం ఏబీఎన్ ఆస్తుల పరిరక్షణ సదస్సు నిర్వహించారు. మార్కాపురం బాప్టిస్ట్‌ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జే.దేవానందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సునకు సెంట్రల్ రీసన్ ఒంగోలు బాప్టిస్ట్ ఫీల్డ్ నుండి గంగవరం భాస్కరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు రాష్ట్రాలలోని 30 బాప్టిస్ట్ ఫీల్డ్‌ల ఆస్తులకు సంబంధించి మద్రాసు హైకోర్టులో 1994వ సంవత్సరంలో పిటిషన్ సి.ఎస్.124/1994 దాఖలు చేయగా సుదీర్ఘ 30ఏళ్ళ వాదోప వాదాల అనంతరం ఇటీవల మద్రాసు హైకోర్టు తుది తీర్పు వెలువరించిందన్నారు. ఈ తీర్పు ప్రకారం ఏబీఎన్ ఆస్తులను క్రయవిక్రయాలు చేసే అధికారం ఎవరికి లేదని నూతనంగా ఏర్పడబోయేటువంటి కమిటీ వారు ఆస్తులను పరిరక్షించే పరిరక్షకులుగా మాత్రమే ఉంటారని ఎ.బి.ఎం ఆస్తులు అన్ని బాప్టిస్ట్ సంఘాలకు చెందినవి అన్నారు. బాప్టిస్ట్ ఆస్తులను తిరిగి దక్కించుకునే ఈ పోరాటంలో అందరూ ఐక్యమై తిరిగి సాధించేవరకు ఉద్యమించవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రముఖ న్యాయవాది చిలకా చంద్రశేఖర్, దక్షను రీజన్ సికింద్రాబాద్ ఫీల్డ్, నరసరావుపేట, బాపట్ల, సత్తెనపల్లి, కర్నూలు, గుంటూరు, కంభం ఫీల్డ్‌లో నుంచి సంఘ కాపరులు, నాయకులు సుమారు ఐదు వందల మంది పాల్గొన్నారు.

## ఘనంగా 'ప్రపంచ ఆదివాసి దినోత్సవ' వేడుకలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఏకలవ్య సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏకలవ్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు..ముందుగా ఆదివాసి పోరాటాల అమరవీరులను స్మరించుకున్నారు. ముఖ్య అతిథులుగా హ్యాట్రిక్ మాజీ ఏఎంసి చైర్మన్ మారం వెంకారెడ్డి, ప్రజా వైద్యులు చీమకుర్తి లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.బి.జవహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత 10వ తరగతి చదువుకున్న విద్యార్థులకు పేరం శ్రీనివాసరావు,నాగలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో ఫస్ట్‌ఆర్.పుల్లయ్య..5000, సెకండ్ జి.కుమార్ 3000, థర్డ్ పి.బాలాజీ 2000లకు నగదు బహుమతులు అందజేశారు. గురుకుల పాఠశాల ఆఫీసుకు బీరువాను పెద్దల చేతులమీదుగా బహుక రించారు. ప్రస్తుతం 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను మరియు అందరి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేమా శ్రీనివాసరావు, సి.హెచ్.రమేష్, గంగాధర్, బి.దాసు, పి.శ్రీనివాసరావు, బి.మల్లికార్జునరావు,కె.రాములు, ఇ.శంకర్, యలమంద బాబు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో అన్నా, కుందురు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ సౌజన్య ఫంక్షన్ హాల్ నందు దేవిరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మీదేవిల కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన నిరంజన్ రెడ్డి, చైతన్య లక్ష్మీలను గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు, మార్కాపురం మాజి శాసనసభ్యులు గిద్దలూరు ఇంచార్జి కుందురు నాగార్జునరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ అశ్వినికుమార్‌కు యుటిఎఫ్ ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశ్వని కుమార్‌ను స్థానిక యం.ఆర్.సి నందు గిద్దలూరు మండల యూ.టీ.ఎఫ్ సంఘ నాయకులు, సభ్యులందరూ కలిసి దుశ్శాలువతో, పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన, నిబద్ధతతో పాఠశాల ఎన్రోల్మెంట్‌ను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ సుబ్బరాయుడు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో అడవి దుప్పి మృతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలో కుక్కల దాడిలో అడవి దుప్పి మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. వివరాలకు శనివారం ఉదయం గ్రామానికి సమీపంలో అడవి దుప్పి రాకను గమనించిన కుక్కలు దుప్పిని వెంబడించి గ్రామానికి సమీపంలోని జూలువాగు వద్ద అడవిదుప్పిపై కుక్కలు దాడిచేసి గాయపరచగా మృతి చెందింది. సమీపంలోని పొలాల్లో ఉన్న రైతులు గమనించి అడవిదుప్పిని కుక్కలు చంపిన విషయాన్ని అటవీశాఖ అధికారులకు తెలియజేయగా అటవీ అధికారి జె.వెంకటేశ్వర్లు, బీట్ అధికారి కేశవరావు సిబ్బందితో సంఘటన జరిగిన ప్రాంతానికి వచ్చి మృతి చెందిన అడవిదుప్పిని పరిశీలించారు. అనంతరం మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ మృతిచెందిన అడవి దుప్పికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 11న సమాచార హక్కు చట్టంపై శిక్షణ: ఎంపిడిఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం 2005కు సంబంధించి ఈ నెల 11వతేదీ సోమవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు సచివాలయం సిబ్బందికి అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ యల్.బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సాంకేతిక సహాయకులు ప్రతిఒక్కరూ పాల్గొనగలరని ఎంపిడిఓ తెలిపారు.

సూర్య
www.suryaa.com





## నిజాం సేవలు అభినందనీయం: ఎంపి పెమ్మసాని

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పేదలకు సాయం చేయాలి అని సదుద్దేశం తో మంచి సంకల్పం వారి అవసరార్థం ప్రజా సేవ చేయటంలో నిజామ్ ముం దుండటం ఒక అభినందనీయం అని గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పొన్నూరు రోడ్‌లోని లాల్ జాన్ బాషా షాదీ ఖానా వద్ద, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్ర శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమలో యువ నాయకులు సయిూద్ నిజాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్, తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ లను దుశ్శాలువా తో సత్కరించారు. ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ నిజాం పేద ప్రజలకు చేసిన సేవల గురించి పెమ్మసానికు వివరించారు. పెమ్మసాని చంద్రశేఖర్ నిజాంకు అభినందనలు తెలిపారు. తెలుగు దేశం పార్టీలో యువకులకు ప్రధాన్యత ఉంటుంది అన్నా రు. మీరు చేసే సేవలను పార్టీ గుర్తిస్తుంది అని దృఢ సంకల్పం తో అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజా సేవకుల పార్టీ అని ప్రజలో తెలియచేయాలి అని కొన్ని సూచనలు చెప్పరు.



## శుభకార్యాల్లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి నియోజకవర్గంలో జరిగిన వివిధ శుభకార్యాలలో పాల్గొన్నారు. బోడపాడు గ్రామంలో జరిగిన బోరిగొర్ల వారి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కాపురం సౌజన్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన దేవి రెడ్డి వారి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కాపురం పట్టణంలోని



కాలేజీ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన గమ్ ట్రీ రెస్టారెంట్, హెూటల్‌ను ప్రారంభించారు. మార్కాపురం పట్టణంలో వెంకచ్చమ్మ గుడి వద్ద జరిగిన కవలకుంట్ల వారి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కాపురం పట్టణంలో దేవాలయం బజార్లో మంచి కంటి వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కాపురం పట్టణంలో భగత్ సింగ్ కాలనీలో జక్కా వారి నూతన గృహప్రవేశ మహోత్సవానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# బాపట్లలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రం సమా వేశ మందిరంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదివాసీ సోదరీమణులు ఆప్యాయంగా అన్నా అని పిలుస్తూ ఎమ్మెల్యే కి రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. అన్నల అన్ని విధాలా మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసుల సాంస్కృతిక జీవనాన్ని, హక్కులను పరిరక్షించాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు9న ప్రతీ ఏటా జరుపుకుంటున్నామని అన్నారు.ప్రజల కోసం పోరాటాలు చేసే వాళ్లు చరిత్రలో నిలిచిపోతారు.. ఏకలవ్యుడు, అల్లూరి, వెన్నెలకంటి స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతం అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆదివాసీల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిత్యం కృషిచేస్తుందని అన్నారు. ఆదివాసీ కళలు, జీవన విధానాన్ని కాపాడుకుంటేనే మన ఉనికిని కాపాడుకున్న వాళ్ళమవుతామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆదివాసీ నాయకులు, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి, స్థానిక ఆదివాసి నాయకులు తదితరు జిల్లా నాయకులు పాల్గొన్నారు.





## సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ఠలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు

ముండ్లమూరు, మేజరన్యూస్: మండలంలోని సుంకరవారిపాలెం గ్రామంలో శనివారం శ్రీ సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. కూటమి ఏడాది పాలనలో ప్రజలు అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నారు. మనం సుపారి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి గడపకు వెళుతుంటే ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. పాలకుల మంచి పాలనతో పాటు దేవుడు కరుణించి ప్రకృతి కూడా అనుకూలించడంతో సకాలంలో వర్షాలు పడి డ్యాములన్నీ నీటితో నిండిపోయాయి. రైతులకు పంటలు సుభక్షితంగా పండే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మండలంలోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, సుంకరవారిపాలెం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తా: ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో 36వ అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ ఎంపికలు అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. చీరాల వేదికగా జరిగిన ఈ పోటీలను భారత బ్యాట్మెంటన్ మాజీ కోచ్ పున్నయ్య చౌదరి కలసి ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో 18 జిల్లాల నుంచి 15 వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ జిల్లాలోనే తొలిసారిగా చీరాలలో ఈ అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించడంతో క్రీడాభివృద్ధిలో చీరాల ప్రాంతం మరింత బలపడే అవకాశం ఉందన్నారు.చీరాల వేదికగా మూడు రోజులపాటు జరిగే ఎంపికలు ద్వారా అనేకమంది క్రీడాకారులుగా తయారవడంతో క్రీడస్థలిగా చరిత్రలో ఈ ప్రాంతం నిలిచిపోతుందన్నారు. ఇటీవల కాలంలో సైకిల్ పోటీలు నిర్వహించి అంతర్జాతీయ స్థాయిలో చీరాలకు పేరు తీసుకురావడం జరిగిందన్నారు. చీరాలలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి వారికి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఒక లక్ష్యాన్ని చేదించాలని ఉద్దేశంతో వచ్చిన క్రీడాకారులందరూ విజయాన్ని సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. మూడు రోజులపాటు వసతులు, శాంతి భద్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పొగడదండ రవికుమార్, మరక చంద్ర, పులి హరికృష్ణ, అసోసియేషన్ సెక్రటరీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నా జీవితంలో రాఖీ పౌర్ణమి ఆనందకరమైన రోజు

రేపల్లె, మేజర్‌న్యూస్: చిన్నతనం నుంచి తల్లిలా ప్రేమానురాగాలను పంచిన నా సోదరీమణులు డాక్టర్ మంజుల, డాక్టర్ కమలా లతో రాఖీ కట్టించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పురష్కరించుకుని తన సోదరీమణుల తో రాఖీ కట్టించుకుని అనంతరం అనగాని మాట్లాడుతూ రెండు శతాబ్దాలుగా రేపల్లె నియోజకవర్గం లో నన్ను సొంత సోదరుడిలా ఆదరిస్తున్న అక్కాచెల్లెళ్ల ఆశీస్సులు పొందడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు.నా సోదరీమణులతో పాటు రేపల్లె నియోజకవర్గం లోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావిస్తూ ఓ సోదరుడిలా అండగా ఉంటానని మాట ఇస్తున్నాను అని హామీ ఇచ్చారు.నా కుటుంబ సభ్యులైన రేపల్లె ఆడబిడ్డలు సంతోషంగా జీవించేలా అహర్ని శలు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను అని అనగాని తెలిపారు.



## చీమకుర్తిలో పెట్రోల్ బంకును ప్రారంభించిన మాజీ మంత్రి శిద్దా

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పట్టణంలోని కె. వి.పాలెం బైపాస్ జంక్షన్‌లో కొండవీటి ఏడుకొండలు నూతనంగా ఏర్పాటు చేసిన రామతీర్థ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్)ను శనివారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సుధీర్ బాబు ప్రారంభించారు. నాణ్యమైన పెట్రోలు, డీజిల్ వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్. డాక్టర్ రాహుల్, ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్. మారం వెంకారెడ్డి, మన్నం ప్రసాద్, పి. వెంకట్రావు, కె. గంగాధర్, జి.వెంకటేశ్వర్లు మరియు కొండవీటి కాంతారావు, వడ్డె కాసులు, శ్రీనివాసరావు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.





మా పెద్దాయనకు జన్మదిన శుభాకాంక్షలు
మాజీ మంత్రి వర్యులు,
మా పెద్దాయన
శ్రీ శిద్దా రాఘవరావు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీ శిద్దా రాఘవరావు గారు
మాజీ మంత్రి వర్యులు
Happy Birthday
మన్యం విహాన్ బాబు
మా పెద్దాయన మనుమడు
శ్రీ మన్యం విహాన్ కు
జన్మదిన శుభాకాంక్షలు
ఎ. మురళీ క్రిష్ణ
ఎ. క్రిష్ణ ప్రసాద్
కె. శ్రీనివాసరావు
కె. రంగారావు
టి. సతీష్ చౌదరి
జి. నజీర్ అహ్మద్
యస్.వి.యం.యల్. నరసింహారావు
ఆర్. రామక్రిష్ణ
ఆర్. మధుసూధనరావు
కె. రాధాక్రిష్ణ
యం. శ్రీనివాసరావు
బి. నరేంద్ర
జి. హనుమంతరావు
శిద్దా రాఘవరావు గారి అభిమానులు

# వాహనాల్లో ప్రయాణించే పిల్లల భద్రతకు తీసుకుంటున్న చర్యలేవి

## పార్లమెంట్‌లో ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: వాహనాల్లో ప్రయాణించే పిల్లల భద్రతకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్‌లో వాహనాల్లో ప్రయాణించే పిల్లల భద్రతపై సర్వే, రోడ్డు ప్రమాదాలు, మరణాలు, చట్టాలు, మార్గదర్శకాలు, నిబంధనల అతిక్రమణ, ఆధునిక ప్రమాణాలపై ప్రభుత్వ చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులు శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరి వివరణ ఇచ్చారు. ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల వివరాలను రాష్ట్రాలనుండి కేంద్రం సేకరిస్తుందని, దేశం మొత్తంలో 2018లో 9,857 మంది, 2019లో 10,950 మంది, 2020లో 7,117 మంది, 2021లో 7,764 మంది 2022లో 9,528 మంది 18 సంవత్సరాల లోపు పిల్లలు రోడ్డు ప్రమాదాలలో చనిపోగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా 330, 414, 412, 381 మరియు 474 మంది పిల్లలు చనిపోయారని తెలిపారు. భద్రతా బెల్టు, నియంత్రణ వ్యవస్థ లేకుండా 14 సం.లు వయస్సు నిండని పిల్లలతో వాహనాన్ని నడిపే లేక నడపడానికి అనుమతించే వ్యక్తికి రూ.1,000 లు జరిమానా విధించే నిభందన మోటార్ వేహికల్స్ చట్టం 1988 కలిగి వున్నదని తెలిపారు. సెంట్రల్ మోటార్ వెహికల్స్ చట్టం 1989 నిభందన ప్రకారం, వాహనాలలో పిల్లల కూర్చునే స్థానాలలో కనీసం ఒక నియంత్రణ వ్యవస్థ తప్పక ఏర్పాటుచేయాలని తెలిపారు. రెండు చక్రాల వాహనాలపై వెనక సీటులో ప్రయాణించే 4సం.ల పిల్లల భద్రత కోసం కవచం, ప్రమాద శిరస్త్రాణం తప్పక ఉపయోగించాలని రోడ్డు రవాణా, జాతీయ రహదారులు శాఖ అదేశాలు ఇచ్చిందని, అన్ని చట్ట నిభందలను రాష్ట్రాలు అమలుచేస్తాయని కేంద్రమంత్రి తెలియజేశారు.

## డాక్టర్ లలిత్‌కు రాఖీ కట్టిన అక్కాచెల్లెళ్లు



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గంగవరం రోడ్‌లోని జూపల్లి శ్రీనివాసులు, రాజ్యలక్ష్మి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జూపల్లి కోటేశ్వరరావు, స్థానిక నాయకులు ఉన్నారు. ఈ సందర్బంగా అక్కడ ఉన్న సోదరీమణులు రాఖీ పౌర్ణమి పండుగ సందర్బంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అట్టహసంగా ప్రారంభమైన న్యాయవాదుల క్రికెట్ పోటీలు



మార్కాపురం, మేజర్‌న్యూస్. మార్కాపురం బార్ అసోసియేషన్, స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఎస్‌వికెపి కళాశాలలో న్యాయవాదుల క్రికెట్ పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి ఎం.శుభవాని చేతులమీదుగా ప్రారంభమైన ఈ పోటీల్లో న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి కిషోర్ కుమార్ మ్యాచ్‌లో అద్భుత ఆటతో మెప్పించారు. కార్యక్రమంలో అదనపు మొదటి తరగతి న్యాయమూర్తి ఎం.బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ అలీ జహిర్, వి.నాగేంద్ర కుమార్, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ఎం.సుబ్బారెడ్డి, జూనియర్, సీనియర్, న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంభ రాఘవయ్యకు ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి నెల రెండవ శనివారం రంగభూమి కళాకారుల సంఘం వారు నిర్వహించినటు వంటి 98వ నెల కార్యక్రమంలో భాగంగా స్వర్గస్తులైనటు వంటి ఎన్ఆర్ నంది యజ్ఞ నారాయణ, బండారు పద్మ, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, తబలా కళాకారులు లక్ష్మణాచారి, ఎంఆర్ఎఫ్ దాసు, మేకప్ ఆర్టిస్ట్ వీళ్ళందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనికి సభాధ్యక్షులుగా బేతంచెట్టి హరిబాబు, అధ్యక్షులు అనంతలక్ష్మి, శేషారత్నం, పూర్ణ, ఎస్‌కే బాబు, ఇంకా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పిడిసిసి బ్యాంక్ జనరల్ మేనేజర్, సీఈఓగా పదవీ విరమణ చేసిన కుంభ రాఘవయ్యకి సన్మాన కార్యక్రమం ది ప్రకాశం జిల్లా సంగీత కళాకారుల సమాఖ్య రంగ భూమి కళాకారుల సంఘం వారి ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడకలు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై పుష్పగుచ్ఛాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలతో కార్యాలయం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ పామూరు రాజకీయాల్లో పువ్వాడి వెంకటేశ్వర్లు అంటే ఓ బ్రాండ్ ప్రజా సమస్యలపై ఎప్పుడూ ఓపికతో సమాధానం చెప్పే నైజం, సమస్యల పరిష్కారానికి కట్టుబాటు ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. మండలంలో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీని గెలిపించడంలో పువ్వాడి వెంకటేశ్వర్లు పోషించిన క్రియాశీలక పాత్రను గుర్తుచేసుకుంటూ ఎన్నికల వేదికలలో, ఉద్యమ ర్యాలీలలో, సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలిచే నేత అని పలువురు అభిప్రాయపడ్డారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తల ఉత్సాహానికి ఆయన ఎనలేని సేవలు అందించారని గర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, ఉప్పలపాటి హరిబాబు, సయ్యద్ అమీర్ బాబు, నొస్సం నాగేంద్ర చారి, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, మన్నం రమణయ్య, కొండిశెట్టి రమణయ్య, దర్శి ఏడుకొండలు, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, జగదాభి రమణమ్మ, యారవ ప్రసాద్‌రెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, డివి మనోహర్, తడికమల్ల సుబ్బారావు, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, గోళ్ళ వీరబాబు, ఆర్‌ఆర్ రఫీ, తోట రవి, బండ్ల నారాయణ, సిద్ధవటం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి రాఖీ కట్టిన బిజెపి మహిళలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపు మేరకు శనివారం శ్రావణ పౌర్ణమి పర్వదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మహిళా నాయకురాళ్లు అందరూ దేశ రక్షణలో భాగస్వాములైన త్రివిధ దళ సైనికులకు రక్షలు కట్టారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు రాఖీ కట్టారు. ఈ రక్షాబంధన్ సందర్భంగా రక్షలు కట్టి గౌరవించుకోవడం గర్వంగా ఉందని బీజేపీ మహిళా నాయకురాలు బి.విజయరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకురాలు బి.విజయరావు, తీగల సత్యవతి, మహిళా నాయకురాలు ధనిశెట్టి పావని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ దామోదర్‌ను కలసిన ఆర్మ్డ్ నూతన ఎస్ఐ సురేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పశ్చిమ గోదావరి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగం నుండి ఆర్మ్డ్ ఇన్‌స్పెక్టర్ డి. సురేష్ ప్రకాశం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగానికి బదిలీ అయ్యారు. విభాగంలో రిపోర్ట్ చేసిన అనంతరం శనివారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## అశోకవాణికి అభినందనల వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుంటూరు న్యాయస్థానంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎన్నికకాబడిన వేజెండ్ల సిహెచ్.ఎస్ అశోకవాణికి అభినందనలు వెల్లువెత్తాయి. గుంటూరు నగరం వెంకటప్పయ్య కాలనీలో జరిగిన అశోక వాణి అభినందన కార్యక్రమంలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు పాల్గొని ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయంలో భాగంగా అశోక వాణిని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎంపిక చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఏపీపీ సుకుమార్, ఏపీపీ శౌరి, హైకోర్టు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడరు సాయి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు, మాజీ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ శాంత కుమార్, మాజీ డిప్యూటీ ప్రాసిక్యూషన్ అధికారి పి.మధు, ప్రముఖ న్యాయవాది నంబూరు నాగేశ్వరరావు, ఇన్ఫామ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గడ్డం బాపిరాజు, న్యాయవాది పింగళి విజయ్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ చిట్టిపోగు, ఎన్జీవో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సుకుమార్, మైన్స్ మాజీ డిడి పుల్లారావు, తదితరులు పాల్గొని అశోక్ వాణిని ఘనంగా సత్కరించారు.

## 'పాటి రత్నాలు' పుస్తకం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ సాహితీవేత్త యువి రత్నం రచించిన 'పాటి రత్నాలు' అనే కవితా సంకలనాన్ని మండలి బుద్ధ ప్రసాద్ శత జయంతి ఉత్సవాలు సభలో భాగంగా మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణకి మండలి వెంకటకృష్ణారావు అవార్డు అందించేందుకు జరుగుతున్న సభలో ఆ పుస్తకాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చేతులమీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సభలో ఈ పుస్తకం గురించి తేళ్ల అరుణ సమీక్షించారు ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, పితాని సత్యనారాయణ ఎమ్మెల్సీ నెట్టెం రఘురామ ప్రసాద్, విల్సన్, గుమ్మడి గోపాలకృష్ణ, డాక్టర్ జివి పూర్ణచంద్, డాక్టర్ నూనె అంకమ్మరావు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువి రత్నంని పలువురు అభినందించారు.

## నూతన గృహప్రవేశంలో అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్.టి.ఓ కార్యాలయ రోడ్ నందు మదిరే రామకృష్ణరెడ్డి, రమణమ్మ నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని రామ సహిత సత్యనారాయణస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి రామకృష్ణరెడ్డి, రమణమ్మలకు గిద్దలూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు శుభాకాంక్షలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# పేస్‌లో విలువ ప్రతిపాదన, వ్యాపార అనుకూలతపై సెమినార్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణలను విజయవంతమైన స్టార్టప్ లుగా మార్చడం ఎలా అనే అంశంపై సెమినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 9 సంవత్సరాల టీచింగ్, 7 సంవత్సరాల రీసెర్చ్ అనుభవం కలిగిన విట్ ఏపి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇంజనీరింగ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ ఆన్లైన్‌లో పాల్గొన్నారు. ఇన్నోవేషన్‌ను స్టార్టప్‌గా మార్చడం ఎలా అని వివరిస్తూ నూతన ఆలోచనలను గుర్తించడం, వాటిని ఆచరణలోకి తీసుకురావడానికి అవసరమైన మార్గాలపై నిపుణుల సలహాలు తీసుకోవాలి, వినియోగదారుల అవసరాలను తీర్చగల, మార్కెట్లో నిలదొక్కుకోగల బలమైన విలువ ప్రతిపాదనను ఎలా రూపొందించి వ్యాపార నమూనాని, ఉత్పత్తి లేదా సేవను మార్కెట్‌కు ఎలా సరిపోల్చాలి, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి అనీ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ వినూత్న ఆలోచనలను వాణిజ్యపరంగా లాభదాయకమైన స్టార్టప్ లుగా అభివృద్ధి చేయడానికి ఇటువంటి సదస్సు ఉపకరిస్తుంది అని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ రూపా ఆక్కేష్, ఐఐసి కన్వీనర్ డాక్టర్ ఏం.వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.అప్పారావు, విద్యార్థులకు ఇలాంటి శిక్షణ ద్వారా నైపుణ్యం మెరుగుపరుచుకో వల న్నారు.



## మండలంలో 500 ఎకరాల్లో యద పద్ధతిలో వరి పంట సాగు

నగరం, మేజర్ న్యూస్: మండలంలోని ఆయా గ్రామాల్లో 500 ఎకరాల్లో వరి పంట యద పద్ధతిలో సాగు చేస్తున్నారని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈదుపల్లి, పూడివాడ, బోరమాదిగపల్లి, ధూళిపూడి, పెదమట్లపూడి, చినమట్లపూడి, తాడికావారిపాలెం, మీసాలవారిపాలెం, ఏలేటిపాలెం, తూర్పుపాలెం గ్రామాల్లోని పొలాలకు వెల్లటూరు ఛానల్, ఆర్ అండ్ ఎం ఛానల్ ద్వారా పంట నీరు సరఫరా అవ్వాల్సి వుందన్నారు. వెల్లటూరు ఛానల్ కాల్వ రిపేరు చేయబడి ఈ నెల మొదటి వారంలో నీరు విడుదల కాగా ఇప్పటి వరకు ధూళిపూడి, అద్దంకివారిపాలెం గ్రామాలకు పంట నీరు చేరగా, మిగిలిన గ్రామాలకు రెండు మూడు రోజుల్లో పంట నీరు అందుతుందన్నారు. అన్ని ఛానల్స్ ఫుల్ కెపాసిటీతో నీటి సరఫరా జరుగుతోందని, నీటిపారుదల శాఖ సమన్వయంతో ఎలాంటి ఆటంకం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్టు ఆయన చెప్పారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నదని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని ఏఐటియుసి నాయకులు ఖాసింవలి, ఖాదర్ వలి అన్నారు. ఏపి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఏఐటియుసి పిలుపు మేరకు శనివారం మునిసిపల్ కార్యాలయంలో ఆలూరి కోటయ్య అధ్యక్షతన టూల్ డౌన్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగ సిబ్బంది ని రెగ్యులర్ చేస్తామని కూటమి నాయకులు ఇచ్చిన హామీని విస్మరించారని తెలిపారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహాత్మా గాంధీ విగ్రహానికి అందచేశారు. టూల్ డౌన్ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ నాయకులు నాసర్, కిరణ్, శేషయ్య, మస్తాన్, రవి, శేఖర్, జీవన్, మధు, రత్తయ్య, ఏసుబాబు, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శతకోడులో రాజకీయ రగడ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని శతకోడు గ్రామంలో నిన్న సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయ్యినటువంటి గంగవరపు రామాంజి రెడ్డి ట్రాక్టర్‌కి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారనే విషయాన్ని తెలుసుకున్నా మండల వైసీపీ నాయకులు వెంటనే వెళ్లి నిప్పంటించిన ట్రాక్టర్‌ని పరిశీలించారు. గ్రామంలో రామాంజి రెడ్డి పార్టీ తరుపున బలంగా నిలబడుతున్నాడనే కారణం చేతనే కొందరు ఈ దుర్మార్గాన్ని ఈ గోరానికి పాల్పడ్డరని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ప్రజలు అండగా ఉండి వారికి ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాల్సిన నాయకులే గ్రామాలలో సమస్యగా మారుతున్నారని అధికారం ఉందికదా అని ఇలా చేయడం సరికాదని వారు అన్నారు. కక్షలు, పగలకు అతీతంగా ప్రేమను పంచుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు, నాయకులు ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, జానకి రఘు, ఉడుముల అరుణ, గడ్డం సుబ్బయ్య, కాశయ్య, ప్రసాద్, బ్రహ్మారెడ్డి, విగ్ర రెడ్డి, యోహాను, దినేష్, లక్ష్మా నాయక్, దాసు పాల్గొన్నారు.



## మండలంలో ఫీవర్ సర్వే నిర్వహణ

నగరం, మేజర్‌న్యూస్: విష జ్వరాల ప్రభావం కారణంగా మండల కేంద్రమైన నగరంలోని ఎస్టీ కాలనీలో ఎంపీడీఓ శ్రీనివాసరావు దగ్గరుండి డ్రైనేజ్ క్లీనింగ్ చేసి బ్లీచింగ్ చల్లించారు. గ్రామానికి చెందిన ఆశా వర్కర్లతో ఫీవర్ సర్వే నిర్వహించారు. బోరమాదిగపల్లి, పూడివాడ ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను ఆయన పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. విష జ్వరాలతో ఎవ్వరూ బాధపడరాదని, దోమల కారణంగా ప్రబలుతున్న జ్వరాలను అదుపు చేసేందుకు ఇళ్ళవద్ద పరిశుభ్రత పాటిస్తూ, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసికోవాలని చెప్పారు. గ్రామాల్లో మైక్ ద్వారా ప్రచారం చేయించారు.

# తిరువీధుల పార్థీవదేహానికి నివాళులు



రేపల్లె, మేజర్‌న్యూస్: పేటేరు గ్రామ సీనియర్ చేనేత నాయకులు, భద్రావతీ సమేత భావనారుషి దేవస్థాన పునర్నిర్మాణ ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షులు ప్రగడ కోటయ్య విగ్రహం స్థాపన కమిటీ అధ్యక్షులు తిరువీదుల నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతికి రేపల్లె పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరేటి శేషగిరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టెం శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేటేరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావు పిచ్చియ్య బాబు, రేపల్లె నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు కందుల సురేష్‌లు తిరువీధుల పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## శింగరకొండకు శేషారెడ్డి శిష్యబృందం పాదయాత్ర



అద్దంకి, మేజర్‌న్యూస్: మాజీ సైనికోద్యోగి, యోగా గురువు చాగంటి శేషారెడ్డి శిష్యబృందం పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం సింగరకొండకు పాదయాత్ర చేపట్టారు. 25 మంది శిష్యులు ప్రసన్నాంజనేయస్వామి చిత్రంతో ఉన్న జెండాలను చేతపట్టి అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. ఉదయం ఆరు గంటలకు ప్రారంభమైన పాదయాత్ర 7:30కు క్షేత్రానికి చేరింది. ముందుగా 99 అడుగుల అభయాంజనేయస్వామి అనంతరం ప్రసన్నాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ ప్రతిపౌర్ణమికి తన శిష్యబృందంతో కలిసి పాదయాత్ర చేయడం ఆనవాయితీగా జరుగుతుందని అందులో భాగంగానే శనివారం పాదయాత్ర చేపట్టడం జరిగింది అన్నారు.

## రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలకు చైతన్య కృష్ణ ఎంపిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.చైతన్య కృష్ణ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జనార్దన్ రావు శనివారం తెలిపారు. ఈ నెల 9, 10వ తేదీల్లో విశాఖపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరుగు రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ సబ్ జూనియర్స్ షార్ట్ పుట్ క్రీడాంశంలో పాల్గొంటాడు. గత నెలలో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఒగుబోయిన శ్రీని వాసులు తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్లఅధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్.సుధాకర్, గ్రామస్తులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## పివిఎన్ మాధవ్‌కు ఏలూరి జన్మదిన శుభాకాంక్షలు



మార్టూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర బీజేపీ రథసారథి పీవీఎన్ మాధవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజానేత శ్రీ. పీవీఎన్ మాధవ్ జన్మదినం సందర్భంగా వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు. తన ప్రసంగాల ద్వారా యువతలో జాతీయ భావం, ఆధ్యాత్మిక చింతన, సమైక్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం నింపే నాయకుడు మాధవ్‌ని కొనియాడారు. బీజేపీ సాధారణ కార్యకర్త స్థాయి నుంచి నిబద్ధత, పట్టుదలతో అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర అధ్యక్షుడైన మాధవ్ గారు ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి, వాటి పరిష్కారం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మార్గాన్ని అనుసరిస్తూ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. మాధవ్ ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రజాసేవలో జీవితకాలం గడపాలని భవిష్యత్తులో రాష్ట్రం, దేశం కోసం మరెన్నో సేవలు అందించాలని డా.ఏలూరి రామచంద్రారెడ్డి తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.

## బంగారు కుటుంబాలకు చేయూత



కనిగిరి, మేజర్‌న్యూస్: బంగారు కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ మార్గదర్శులుగా ముందుకు రావాలని కనిగిరి మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మునిసిపల్ కమీషనర్ మార్గదర్శిగా కాశిరెడ్డి కాలనీలో బంగారు కుటుంబమైన వేటగిరి అంకమ్మ నివాస గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ పి 4 జీరో పావర్టీ స్కీమ్ ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, ప్రతి జీవితానికి నూతన ఆశ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మనం అందరం కలిసి బంగారు కుటుంబాలకు చేయూత అందించాలని పేర్కొన్నారు. వారి అవసరాలను తెలుసుకుని, పిల్లాడికి బట్టలు కొనుగోలుకు రూ.4 వేలు, సరుకులు, కూరగాయల కోసం రూ.2 వేలు మొత్తం రూ.6 వేలు విలువైన సహాయాన్ని అందించానని తెలిపారు.



## ట్రాక్టర్‌ని దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని శతకోడు గ్రామంలో ఈ నెల 8వ తేది రాత్రి 8 గంటల సమయంలో శతకోడు గ్రామానికి దగ్గరలో ఉన్న పామాయిల్ తోటలో ఉన్నటువంటి ట్రాక్టర్‌ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. అని గంగవరపు సాంబులు భర్త చిన్న నారాయణరెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్ఐ సంపత్ కుమార్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు వివిధ కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఇటువంటి చర్యలు చేసిన వారిని ఎవరిని అయిన వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలియజేశారు. ఎస్సైతో పాటు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.


మంచి మనసున్న మా పెద్దాయన,
నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో
ఉండాలని ఆ పరమేశ్వరుని కోరుకుంటూ...
మాజీ మంత్రి వర్యులు
శ్రీ శిద్దా రాఘవరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
గుమ్మడి సాయిబాబు
మద్దిరాలపాడు

# బాపట్లకు చెరగని ముద్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి బండారుపల్లి ఆదినారాయణరావు జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం జనరల్ కౌన్సిల్ సభ్యుడుగా నియామకం బాపట్లకు చెరగని ముద్ర అని పట్టణ పురపాలక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విశాఖపట్నం సబ్బవరం వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం జనరల్ కౌన్సిల్ సభ్యుడిగా సీనియర్ న్యాయవాది బండారుపల్లి అదినారాయణరావు నియమితులైన సందర్భంగా బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆదినారాయణ రావు తమ్ము డు బండారుపల్లి హేమంత్ చీరాల పట్టణంలో న్యాయవాదిగా కొనసాగు తున్నారు. ఈనెల 6న బిఎస్ఎన్ఎల్ యు చాన్స లర్,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ బుధవారం ఆదినారాయణ రావు ను జనరల్ కౌన్సిల్ సభ్యుడుగా నామినేట్ చేస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి సూర్యప్రకాష్ రావు ఆదినారాయణకు సమాచారం ఇచ్చారు. న్యాయవాది ఆదినారాయణరావు 1979లో బార్ కౌన్సిల్లో పేరు నమోదు చేసుకున్నారు. 1979 - 82 వరకు బాపట్ల ప్రాక్టీస్ చేశారు. అనంతరం హైకోర్టుకు ప్రాక్టీసును 2011లో హైకోర్టు సీనియర్ న్యాయవాది హెూ దా పొందారు. 2013 నుంచి సుప్రీం కోర్టులో ప్రాక్టీస్ ప్రారంభిం చారు. రాజ్యాంగ సంబంధ కేసులతో పాటు క్రిమినల్, సివిల్, ఎన్నికల, సర్వీసు, మధ్య వర్తిత్వం, తదితర కేసుల్లో వాదనలు వినిపించి అనుభవం ఆయనకు ఉంది. కీలకమైన కేసుల్లో గంటకు లక్ష రూపాయలు వరకు ఫీజు చెల్లిస్తారు. అంతటి విశిష్టమైన న్యాయవాది బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించడం బాపట్లకే చెరగని ముద్ర అంటూ ఆయన్ను పూర్వ విద్యార్థులు కొనియాడారు.



## గిరిజనులు అన్ని విధాల అభివృద్ధి చెందాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గిరిజనులు అన్ని విధాల అభివృద్ధి చెందాలని రాష్ట్ర గిరిజన గౌరవాధ్యక్షులు ఏకశిరి నరసింహారావు అన్నారు. శనివారం ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం సందర్భంగా స్థానిక ఆ లంక కలవ దగ్గర గిరిజనుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు మాట్లాడుతూ గిరిజనులకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి వారి విద్యాభివృద్ధికి, ఆర్థిక అభివృద్ధికి , ప్రభుత్వ పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల యొక్క అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకశిర నరసింహారావు దంపతులను అందరు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఆ నక్క నాగేశ్వరరావు, కొమరగిరి శ్రీనివాసరావు, కోనేటి నాగేశ్వరరావు . నక్క కృష్ణ , ఏకశిరి శివయ్య, మోపిదేవి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## కట్టవలో రహదారుల వెంట బ్లీచింగ్

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కట్టవ గ్రామంలో విష జ్వరాలు ప్రభలకుండా ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా అల్లపర్రు పంచాయితీ కార్యదర్శి రాంబాబు మురుగు కాల్వలు శుభ్రపర్చి, రహదారుల వెంట బ్లీచింగ్ చల్లించారు. రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చెప్తూ, ప్రతి ఒక్కరూ దోమల కారణంగా విష జ్వరాలు ప్రభలుతున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఘనంగా రక్షాబంధన్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రతీయేటా శ్రావణ మాస శుక్ల పౌర్ణమికి జరుపుకునే రక్షాబంధన్ ను మండల వ్యాప్తంగా శుక్రవారం సోదర, సోదరీమణులు అత్యంత ప్రీతికరంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ అన్నా, తమ్ముళ్ల కు తోబుట్టువులు రాఖీలు వారి చేతికి కట్టి దీవెనలు అందించారు.ఆయా గృహాలలో పండుగ వాతావరణం లో జరుపుకు న్నారు. పండుగనుద్దేశించి విశ్రాంత ఉపాద్యా యులు బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పండు సందర్భంగా సోదరీమణులు తమ అన్న, తమ్ముల చేతికి రాఖీ కడతారని,ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు,ప్రేమ, రక్షణ బాధ్యత, ఆత్మీయులకు ప్రతీకగా నిలిచే సంప్రదాయంగా ఆయన పేర్కొన్నారు. రాఖీ పండుగ వెనుక అనేక పురాణ గాథలు ఉన్నాయంటూ శ్రీకృష్ణుడు ద్రౌపది కథను వివరించారు. మహాభారతంలోని ఈ కథలో రాఖీ భావన మనసుని తాకుతుందన్నారు. శ్రీకృష్ణుడు సుదర్శన చక్రంతో శిశుపాలుడిని వధించిన తర్వాత అతని చేతి నుంచి రక్తం కారడం ప్రారంభమవుతుందని,అది చూసిన వెంటనే ద్రౌపది తన చీర అంచును చించి కృష్ణుడి వేలికి కట్టిందని, ఆధారం కేవలం వస్త్రం కాదని,ప్రేమ, ఆప్యాయత, రక్షణకు సంబ ంధించిన వాగ్దానంగా పేర్కొనబడిందన్నారు. ప్రతిగా ద్రౌపది వస్త్రాపహరణ సమయంలో నిస్సహాయ స్థితిలో ఉన్న సమయంలో శ్రీకృష్ణుడు ఆ రక్షణ ధారాన్ని గౌరవించి ఆమె గౌరవాన్ని కాపాడారన్నారు.ఈ సంఘటనతో రాఖీ కట్టడం అత్యంత భావోద్వేగంగా, దైవిక వివరణగా పరిగణించబడుతుందన్నారు. ఎంతో పవిత్రమైన ఈ రోజుని రక్షాబంధనంగా జరుపుకుంటూ ప్రతి అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు,రాఖీలు కట్టుకుంటూ వారి దీవెనలు పొందడం ఆనందాన్ని కల్పిస్తుంది అన్నారు.



## దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: తరచు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తూ ఉండడం వల్ల సీజనల్ వ్యాధులను నియంత్రణ చేయవచ్చని జిల్లా పంచాయితీ రాజ్ అధికారి కె ఎల్ ప్రభాకరరావు అన్నారు.కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభాక రరావు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కొబ్బరికాయలు, ఖాళీ తొట్టెలు, టైర్లు ,ట్యూబ్ లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు సర్వే చేయాలన్నారు.బీచింగ్ చల్లుతూ సాయంత్రం వేళల్లో ఫాగింగ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు, కార్యదర్శి రాయడు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని బయటకు పంపుతున్న కార్యదర్శి శ్రీనివాసరావు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: శనివారం తెల్లవారుజామున కురిసిన భారి వర్షాలకు మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారులు నీట మునిగాయి. వీటి ప్రభావం వలన వాహన దారులకు పాదచారులకు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అసలే గ్రామంలో ప్రజలకు విశ్వజ్వరాలు సోకి ఇబ్బందులు పడుతుంటే ఈ వర్షం రాకతో గ్రామంలో నెలకొన్న కుంటల్లో నీరు నిలవడంతో లావా దోమలు వ్యాప్తి చెంది అవి మనుషులపై ప్రభావం చూపు తాయని మరియు విశ్వజ్జరాలు ప్రభలే ప్రమా దం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో శనివారం వర్షం తగ్గిన కొద్ది సమ యంలోనే నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు గ్రామంలో పర్య టించి ఎక్కడెక్కడ నీరు నిలిచిన ప్రాంతా లను పరిశీ లించి జెసిపి సహాయంతో మరియు పారి శుద్ధ్య కార్మికులతో కాలువలు తవ్వించి నిలిచిన నీటిని బయటకు పంపి వేసి పనులలో నిమ గ్నమై ఉన్నారు. సిబ్బంది ఉన్నారు. ఇది ఇలా ఉండగా కు రిసిన భారీ వర్షాలకు రైతులు నాట్లు వేసేందు కు అనువుగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## 'ది భారతీయ సేవా వెల్ఫేర్ సొసైటీ' ఆవిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: ది భారతీయ సేవా వెల్ఫేర్ సొసైటీ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి క్షేత్రం వద్ద జరిగింది. అధ్యక్షులు ఎం. సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యులు, క్విజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కళ్యాణ చక్రవర్తి దంపతులు ట్రస్టు బ్రోచర్ ఆవిష్కరించారు. నిర్వాహకులు సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ దేవాలయాల వద్ద సేవాకార్యక్రమాల నిర్వహణ, అన్నదాన వితరణ, వృద్ధాశ్రమాలు, ఉచిత వైద్యసేవలు, గోసంరక్షణ వంటి అనేక సేవలు అందించేందుకు ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



## ప్లాస్టిక్ నివారణకు ప్రజలు సహకరించాలి

### మున్సిపల్ కమిషనర్ రవీంద్ర

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సంఘ పరిధిలో ప్లాస్టిక్ నివారణకు ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. పర్యావరణ ప్రేమికులు అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద జూట్ సంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ ను బ్యాన్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ వాడకం వలన ఎన్నో ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. వీటిని విడనాడి జూట్, కాటన్, బయో కవర్సు వాడి ఆరోగ్యకర వాతావరణాన్ని నిర్మించుకుందామని ప్రజలందరూ దీనిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమం రాష్ట్రంలో ముందుగా అద్దంకి మున్సిపాలిటీలో చేయటం ఆనందంగా ఉందని, షాపుల వారు గమనించి త్వరలో వీటిని బ్యాన్ చేయాలని అన్నారు. మన్నం త్రిమూర్తులు తన పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడాన్ని అభినందిస్తూ అభినందన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, శానిటరీ ఇన్స్పెక్టర్ డి బలరామిరెడ్డి,, కే ముత్తయ్య, తోకల శీను, షేక్ కరిముల్లా, అన్న బత్తిన రమేష్, గంగినేని బాబు, పవన్, శ్రీను, సుధాకర్, కరిముల్లా మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.



## ఘనంగా సినీ హీరో మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా వారి అభిమాని వలపర్ల హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు తానికొండ రత్నకుమార్ స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం జరిపించి సబ్బులు, పేస్టులు, బ్రష్‌లు, కొబ్బరినూనె, షాంపూలు, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరము అన్నదానంతో పాటు నిత్యావసర వస్తువులు వృద్ధులకు అందజేస్తున్న రత్నకుమార్ కు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో నిర్వహించబోయే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని శనివారం కనిగిరిలో సిపిఐ నాయకుల వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 28వ రాష్ట్ర మహాసభలను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని వారు కోరారు. సిపిఐ పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న తరువాత మొట్టమొదటిసారిగా ఒంగోలు వేదికగా నిర్వహించబోయే ఈ మహాసభలలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని వారు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్, యస్దాని, శివం, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఈ నెల ఒంగోలులో 20 నుండి 25 వరకు జరిగే సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య తెలిపారు. పుల్లలచెరువు మండల కేంద్రంలో మండల కార్యదర్శి గురునాథం ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు సిపిఐ కళా జాతర బృందం బస్సుయాత్ర,కోలాటంతో రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని కళా నృత్యాలు చేస్తూ కోరారు. ఈ సందర్భంగా ఏపీ ప్రజా నాట్యమండలి వారు ఆట పాటల ద్వారా నిర్వహించిన ప్రచార జాత ప్రజలను ఆకట్టుకుంది. ప్రజలు పాల్గొని బస్సు యాత్రకు బ్రహ్మరథం పట్టారు. పలు విప్లవ పాటలు ఎంతగానో ప్రజలను కట్టుకున్నాయి. ఒంగోలులో జరుగు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పాటలతో కళాకారులు ప్రదర్శించారు. అలాగే బస్టాండ్ ఆవరణంలో పాడుకుంటూ ప్రజా నాట్యమండలి వారు కళాజాత బృందం కళా ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడే పార్టీ సిపిఐ పార్టీ అని, నిరంతరం ప్రజల కోసం కష్టపడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని పేర్కొన్నారు. కనుక ఈ నెల 20వ తేదీ నుండి ఒంగోలు జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి తిరుమలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆర్గనైజర్ ఆర్ రామకృష్ణ, పుల్లలచెరువు మండల కార్యదర్శి గురునాథం, గుంటూరు శ్రీను, కనకాచారి, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు అనంతలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి శివయ్య, దప్పు శీను, లక్ష్మి, విజయ, నారాయణమ్మ, చింతలచెరువు రాములు, వేల్పూరు బాలయ్య, గొడుగు బ్రహ్మయ్య, ఆటో యూనియన్ కార్మికులు,పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## చీరాలలో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో సాగు భూములను బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలకు వాడుతున్న పురుగుమందు రసాయనాలు, దిగుబడి పద్ధతులు రైతుల నుంచి వివరాలు సేకరించారు. అనంతమైన మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్‌కు ఈ పంట ప్రారంభమైనదని తెలిపారు. అంతేకాక ప్రతి ఒక్క రైతు తమ పంటను ఈ క్రాప్ చేయించుకోవాల్సిందిగా సూచించారు. దీనివలన రైతులు తమ పంటను నష్టపోయినప్పుడు పంటల బీమా పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కూడా ఇన్పుట్ సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. అంతేకాక రైతులు తమ పంటను ప్రొక్యూర్మెంట్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలాదేవి, వివిఏలు నీలిమ, జ్యోతి, మనీషాలు పాల్గొన్నారు.



## ఘనంగా పువ్వాడి జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల టీడీపీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పూల మొక్క బహూకరించారు. పువ్వాడి నాయకత్వంలో టీడీపీ బలోపేతం దిశగా జరుగుతున్న కృషిని ఆకుపాటి వెంకటేష్ ప్రత్యేకంగా ప్రశంసించారు. పామూరు అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే భవిష్యత్ విజయాలు ఖాయమని పిలుపునిచ్చారు. పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తి అని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో టిడిపి నేతలు నీరుకట్టు రసూల్, గాడి మహేంద్ర, ఆవుల నారాయణ, ఇండ్ల నరసింహారావు, షేక్ చాంద్ బాషా, వేముల జయరాములు, పుప్పాల రాంమూర్తి, రవి, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్, మద్యపానం నివారణపై అవగాహన కలిగి వుండాలి

నగరం, మేజర్‌న్యూస్: డ్రగ్స్, ఆల్కాహాలు సేవించటం ప్రాణాలను ఫణంగా పెట్టడమేనని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సజ్జావారిపాలెం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, ఆల్కాహాలుపై అవగాహన కల్పిస్తూ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం, వాటివల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మద్యంపై ప్రతి స్పందనాత్మక విద్యపై అవగాహన కల్పిస్తోందన్నారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, రవాణాలాంటి సమాచారం తెలిసిన వారు కంట్రోల్ రూం నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్ నెం. 9490455599లకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శుభ్రత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవు



బాపట్ల, మేజర్‌న్యూస్: కొబ్బరి బొండాల నిల్వలను ఊరి చివర ఎప్పటికప్పుడు పడేయాలంటూ ఆర్డీవో గ్లోరియా సూచించారు. శని వారం పట్టణంలోని కొబ్బరి బోండాల వ్యాపారులు, చిరు వ్యాపారులకు సుప్రతా ప్రమాణాల గురించి ఆర్డీవో హెచ్చరికలు జారీ చేశారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తాగి పడేసిన కొబ్బరి బోండాలను ముక్క లుగా చేయడంతో పాటు, కుళ్లిపోయిన కూరగా యలను, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను, నీటిని నిల్వ ఉంచకుండా పరిశుభ్రత చేసుకోవా లన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబిలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో చిరు వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉం చాలన్నారు. కొబ్బరి బొండాలను బొండాలుగా పడేయడం ద్వారా దోమలు ఉత్పత్తి చెందే అవ కాశాలు ఉన్నాయని తాగి పడేసిన కొబ్బరి బొం డాలను ముక్కలుగా వేరువేరుగా చేయాలన్నారు. అధికారుల నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా తాగే నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగాలని, ఏదైనా చిన్నపాటి అనారోగ్య సమస్య వస్తే తక్షణమే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాం తాలలో పట్టణ ప్రాంతాలలో ఆర్ఎంపీలుగా వైద్యం అందించే వారి వద్ద వైద్యం పొందకుండా వైద్యశాలకు వెళ్లి వైద్యుల ద్వారానే వైద్య సేవలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో బాబురావు ఉన్నారు.





రాఖీ పండుగను పురస్కరించుకుని కనిగిరి ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థినులు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి శనివారం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పువ్వాడి వెంకటేశ్వర్లుకు పందిటి హరీష్ శుభాకాంక్షలు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా టీడీపీ వాణిజ్య విభాగం కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు పందిటి హరీష్ శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేక్ కట్ చేసి ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ పామూరు రాజకీయాల్లో పువ్వాడి వెంకటేశ్వర్లు అంటే నిబద్ధత నిజాయితీకి ప్రతీక అని కొనియాడారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తల ఉత్సాహానికి ఆయన అందించిన సేవలు మరు వలేనివని తెలిపారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో దాదిరెడ్డిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్లూరి తిరుపతయ్య, సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మీ నారాయణ, మూరబోయిన దొరబాబు, సాయి కృష్ణ పాల్గొన్నారు.



## డాక్టర్ శ్రీనాథ్ గృహప్రవేశంలో ఆకుపాటి

పామూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ పోతరాజు శ్రీనాథ్ నూతన గృహప్రవేశం శని వారం ఒంగోలులో ఘనంగా జరి గింది. ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శ్రీనాథ్ వైద్యసేవలు జిల్లాలో విశేషమని, ప్రజల ఆరోగ్యాభివృద్ధిలో ఆయన పాత్ర మరువ లేనిదని ఆకుపాటి వెంకటేష్ కొనియాడారు. కొత్త గృహం మరింత శ్రేయస్సు, విజయాలు, సేవా విస్తరణకు దోహదం కావాలని ఆకాంక్షిం చారు. టీడీపీ నాయకులు నీరుకట్టు రసూల్, గద్దె సుధాకర్, గద్దె శేషు, గుర్రం వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, పాల పర్తి రమణయ్య, గాడి మహేంద్ర, పుప్పాల రామ్మూర్తి గృహప్రవేశంలో పాల్గొన్నారు.

# 16వ రోజు శ్రీ కంచి కామాక్షమ్మ శ్రావణమాస పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాస పర్వదిన సందర్భంగా 16వ రోజు శనివారం గ్రామంలోని మాటూరు వెంకట నాగేశ్వరరావు- వెంకటలక్ష్మి కుమారిల గృహములో శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పారాయణ తదుపరి సత్సంగము నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ కంచి కామ పీఠానికి శ్రీ కృపా శంకరాచార్యులు,శ్రీ మూక శంకరాచార్యులు,శ్రీ అభినవ శంకరాచార్యులు, విద్య శంకరాచార్యులు,ఈ తరంలో మహాస్వామిగా నడిచే దేవుడిగా పేరుపొందిన పరమాచార్య శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖర సరస్వతి, ప్రస్తుత పీఠాధిపతి జయేంద్ర సరస్వతి కంచి కామకోటి పీఠపరంపరలు 20వ పీఠాధిపతిగా ఉన్నవారు శ్రీ మూక శంకరేంద్ర సరస్వతీ స్వామి వీరిని మూక శంకరులు అని అంటారని తెలిపారు. 398 నుండి 437 వరకు పీఠాధిపత్యాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహలక్ష్మి,దర్శి శశికళ,మద్దుల నలిని, ఎండురి సూర్యప్రభ, పుష్ప సాయి సూర్య సౌజన్య, నాగ వెంకట సాయి భ్రమరాంబిక, నాగలక్ష్మి, రామ లక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి,జిల్లా పంచాయతీ రాజ్ అధికారి కె ఎల్ ప్రభాకరరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్య కార్యకర్తలు, కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో నీటి నిల్వలు తొలగించి ,బీచింగ్ ఫాగింగ్ చేయాలన్నారు.డాక్టర్ గోపినాధ్ మాట్లాడుతూ ఆశా ఆరోగ్య కార్యకర్తలు ముందస్తుగానే ఫీవర్ సర్వేలు నిర్వహించి ,జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సందర్శించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూస్ ఏ ఈ మంజూర్ బాష ,సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ నజీర్ చీరాల రాక.. ఎమ్మెల్యేతో అభివృద్ధిపై చర్చ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, శనివారం చీరాల వాడరేవు ఐటిసి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను, ఎమ్మెల్యే మాలకొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చీరాల ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై గవర్నర్, ఎమ్మెల్యేతో కొద్దిసేపు చర్చించారు. ముందుగా వివిధ శాఖ అధికారులు, పోలీసులు గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పసుపుకు చాలా అందజేశారు.

## విద్యుత్తు కోతలతో ప్రజలు, రైతులు ఇక్కట్లు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ విధిస్తున్న ప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అటు రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ రైతు విభాగం నాయకులు లంక శ్రీనివాసరావు విమర్శించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు నిత్యం విద్యుత్ కోతలు విధిస్తున్నారని రోజులు పదిసార్లు అయినా కరెంటు నిలిపి వేయడం మరల తిరిగి ఇవ్వటం చేస్తున్నార న్నారు.పలు సందర్భాల్లో అర్ధగంట గంటకు పైగా ఈ విద్యుత్ కోత ఉంటుందని దీనిపై విద్యుత్ శాఖ అధికారులు ప్రశ్నిస్తే మరమ్మ తులు జరుగుతు న్నాయని లేని పోనివి కాలం వెళ్లబు చ్చుతున్నార న్నారు. ప్రస్తుత సీజన్లో వర్షాలు లేక ఎండ తీవ్రత తో ప్రజ లు అష్ట కష్టాలు పడుతుంటే సాయం కాలం రెండు మూడు పర్యాయా లుగా విద్యుత్ కోసం ఎదురు చూస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తు నిరం తరాయంగా అం దిస్తామని చెబుతూ ప్రజలను మోసగిస్తుందని విమర్శిం చారు.నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్న ప్రభుత్వా నికి పట్టడం లేదని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: శివారు ప్రాంతాల అభివృద్దే ముఖ్య ధ్యేయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా శనివారం కాశిరెడ్డి కాలనీలోని కొండ క్రింద నివసించే పాముల కాలనీ ప్రాంతంలో ఆయన పర్యటించారు. అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా శివారు ప్రాంతలో సుమారు 30 కుటుంబాలు దాదాపు 10 సంవత్సరం నుండి ఆ ప్రాంతంలో నివసిస్తున్నామని నీటి వసతి, విద్యుత్ వసతి లేకా చాలా బాధపడుతున్నామని గుడిసెలు వేసుకొని నివసించే ప్రాంతంలోనే వారికి రెవెన్యూ అధికారులు పట్టాలు మంజూరు చేయాలని ఉద్దేశంతో వారు లిఖితపూర్వకముగా సమస్యలు చైర్మన్ అబ్దుల్ గఫార్ దృష్టికి తేగా త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## అన్నా- చెల్లి ఆత్మీయ రక్షాబంధన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: తోబుట్టువుల ఐక్యతను, పరస్పర ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను ప్రతిబింబించే విధంగా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు తన తోబుట్టువు సరోజ(బేబీ)తో కలిసి మార్కాపురం పట్టణంలోని వారి నివాస గృహంలో రక్షాబంధన్ వేడుక (రాఖీ పండుగ) జరుపుకున్నారు.వైస్సార్ కడప జిల్లా కలసపాడు నుంచి తరలివచ్చిన చెల్లి సరోజ కట్టిన రాఖీని అందుకొని పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కుమార్తెకు దుర్గాకుమారి, రాంబాబు దంపతులు ఆమెకు పట్టు వస్త్రాలు,కానుకలు అందించి రాఖీ పండుగ విశిష్టతను చాటి చెప్పారు. జగతిలో అన్నా చెల్లెల్ల అనుబంధాలు ఇలాగే వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.



## సాయిబాబాకు పౌర్ణమి పూజలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సత్యసాయిబాబా మందిరంలో రక్షా బంధన్ ,పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు.500 భక్తులకు అన్న ప్రసాదంను అందించారు. ఈ సందర్భంగా పూజారి పరిమి శిమన్నారాయన ఆధ్వర్యంలో గణపతిపూజ,అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. భక్తులు షిర్డీసాయిబాబా ను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాదం ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కిషోర్,మంతెన శివరామరాజు, తుమ్మల శ్రీనివాసరావు, చంద్రారెడ్డి, సుబ్బారావు ,జిడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి, కేసు నమోదు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న లేఅవుట్లలో ఓ వ్యక్తి అనుమానాస్పద మృతి చెందినట్లు భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలో నున్న 216 జాతీయ రహదారి ప్రక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన శేరు శ్రీనివాసరావు కు చెందిన ఇండ్ల స్థలాల లే ఔట్ లో రెపల్లెకు చెందిన మద్దుల రాజేంద్రప్రసాద్ (58) అను వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడన్నారు.ఈ మేరకు మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భట్టిప్రోలు ఎస్ ఐ ఎమ్ శివయ్య కేసు నమోదు చేసి శివపంచినామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈ మేరకు సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ. శివయ్య తెలిపారు.



## పలు కార్యక్రమాల్లో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామానికి చెందిన పువ్వాడ,కర్నాటి వారి వివాహ వేడుకలు పాల్గొని వెంకటేశ్వర్లు - అంజలిలను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మండల పార్టీ అధ్యక్షులు మారేళ్ళ వెంకటేశ్వర్లు అశ్వరాధించారు. లంకోజులపల్లి రోడ్ లోనే వఠ్ర నాగిరెడ్డి సునీత దంపతుల కుమారుడు బ్రహ్మారెడ్డి యామిని ప్రియా వివాహ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొని ఆశీర్వదించారు. గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## భారీ వర్షానికి పదునెక్కిన భూములు - సాగుకు సిద్ధమవుతున్న రైతులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గత రెండు రోజులుగా రాత్రులందు కురిసిన భారీ వర్షానికి నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఉన్న భూములు పదును కావడంతో రైతులంతా దుక్కులు దున్నుకునేందుకు సమయత్వం అవుతున్నారు. ఇప్పటికే మండలంలోని వెల్లంపల్లి, విశ్వనాధపురం, గణపవరం, ఎందురివారిపాలెం, త్రిపురాంతకం సోంపల్లి రాజుపాలెం, శ్రీనివాస్ నగర్ తదితరు గ్రామాల్లో విద్యుత్ మోటారు బావుల కింద వరినార్లు ముమ్మురంగా పోశారు. ఈ వర్షానికి అనుకూలంగా ఉన్న రైతాంగం అంతా వరి నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ ఏడాది ముందుగా కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాలు నిండుకుండ లాగా నిండిపోవడంతో ప్రభుత్వం నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. ఏ నీరు ముఖ్యంగా తాగునీటి ట్యాంకులైన పుల్లలచెరువు మండలంలోని ముటుకుల త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి, దుపాడు, చీమకుర్తి, సంతనూతలపాడు, ఒంగోలు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు అవసరమైన మేరకు సంబంధిత అధికారులు నీరు నింపుతున్నారు. ఈ క్రమంలో సకాలంలో విడుదల చేసిన నీరును మేజర్ కాలువలకు మైనర్ కాలువలకు నీటిని విడుదల చేస్తే రైతులంతా సకాలంలో నార్లు పోసుసుకున్న వారు వరి నాట్లు వేసుకునే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. అయితే రెండు రోజులుగా సాగర్ ప్రధాన కాలువకు నీటి సరఫరాను సంబంధిత అధికారులు తగ్గించారు. ఈ ప్రాంత అధికార పార్టీ నాయకులు నాగార్జునసాగర్ అధికారులు ఇక్కడి రైతుల అవసరాన్ని బట్టి చొరవ తీసుకొని సాగర్ నీరు మేజర్ కాలువలకు విడుదల చేయాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వరి సాగుకు సిద్ధమైన రైతాంగానికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ చర్యలు చేపడితే రైతులకు ప్రభుత్వం ఎంతో మేలు చేసినట్లు అవుతుందని మండల రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# రజక డఫ్ అండ్ డం యువతిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న యువతిని పరామర్శించిన రజక వృత్తిదారుల సంఘం నాయకులు**

**నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్**

కారంచేడు, మేజర్‌న్యూస్(చీరాల): కారంచేడు మండలం కారంచేడు గ్రామంలో రజక వృత్తిదారులపై కులం పేరుతో దుషించి దాడి చేసిన ఘటనపై రజక వృత్తిదారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రజక వృత్తుదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు జనార్దన్, కొండయ్యలు అన్నారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ యార్లగడ్డ శ్రీకృష్ణ, ఆయన భార్య సుజాతలు అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న రజకులైన కృష్ణకుమారి, కోటి రత్నం, సునీత, నాగేశ్వరరావులపై కర్రలతో దాడి చేసి, తీవ్రంగా గాయపరిచినట్లు ఆరోపించారు. ఇంతటితో ఆగకుండా ఇనుపరాడ్‌తో దాడి చేసి మూగ-చెవిటి యువతి పొదిలి దేవికపై దారుణంగా దాడి చేసి అసభ్యంగా వ్యవహరించి దాడి చేసినట్లు తెలుస్తోంది. ఆ దాడిలో తల పగిలి, విపరీత రక్తస్రావం కావడంతో ఆమె స్పృహ కోల్పోయింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందించడంతో ప్రాణాపాయం తప్పిందని తల్లిదండ్రులు తెలిపారు. ఈ ఘటన 8వ తేదీ ఉదయం జరిగినప్పటికీ, 9వ తేదీ సాయంత్రం వరకు కేసు నమోదు చేయకపోవడాన్ని సంఘ నాయకులు ప్రశ్నించారు. అదేవిధంగా, దేవిక తల్లిదండ్రులు యార్లగడ్డ సుజాతను కొట్టారని పోలీసుల వాదనను ఖండించారు. బడుగు బలహీన వర్గాలు పై సామాజిక వర్గాన్ని తిట్టగలిగే స్థితిలో లేరని, కులం పేరుతో తిట్టడం జీవో నెంబర్ 38 ప్రకారం నేరమని గుర్తుచేశారు. నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతలు కేసు నమోదు కాకుండా అడ్డుకోవడం తగదని హెచ్చరిం చారు. దేవిక శరీరంపై గాయాలు ఉన్నాయని, ఇది దాడికి నిదర్శనమని పేర్కొన్నారు. నిందితులను అరెస్టు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు సంఘం నేతలు స్పష్టం చేశారు.

# క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో పార్టీలను తరిమికొట్టండి

**జె.డి శీలం, షేక్ సైదా, సుధాకర్ పిలుపు**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని జె&ఎం కన్వెన్షన్ సెంటర్ నందు సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా పసుమర్తి సుధాకర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రణాళిక సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ నగర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుండి జె&ఎం కన్వెన్షన్ సెంటర్ వరకు బారి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా పట్టణంలో ఏర్పాటుచేసిన జాతీయ, ప్రముఖ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఈర్యాలీ కొనసాగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షుడు జరిగిన సభలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం మాట్లాడుతూ "బీజేపీ పాలనలో భారతదేశం నాసినం అయ్యింది. రాజ్యాంగ సంస్థలను తమ స్వార్థానికి వాడుకుంటున్నాయి. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ షేక్ సైదా మాట్లాడుతూ "స్వతంత్ర ఉద్యమంలో ఆగస్టు 8న తారీకునే గాంధీ క్విట్ ఇండియా పిలుపునిచ్చారు. అదే స్ఫూర్తితో బీజేపీని అధికార పీఠం మీద నుండి తరిమికొట్టాలి. ఈ నెల ఆఖరికల్లా మండల కమిటీలను పూర్తి చేయాలి అని నియోజకవర్గ సమన్వయకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ నూతన సమన్వయకర్త పసుమర్తి సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పట్ల బలమైన గొంతుకగా ఉంటాను అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా అన్నారు. ఇండియా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి & యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ విజేష్ రాజ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా పార్టీ ఇంచార్జి గడ్డం పాల్ విజయ్ కుమార్, బాపట్ల డిసిసి మాజీ అధ్యక్షులు & రాష్ట్ర ప్రధానకార్యదర్శి గంటా అంజిబాబు, వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త పాలపర్తి విజేశ్‌రాజ్, గిద్దలూరు సమన్వయకర్త పగడాల రంగ స్వామి, కనిగిరి సమన్వయకర్త సుబ్బారెడ్డి, మన్నం ప్రసన్న రాజు, నట్టే సుబ్బారావు, తుమ్మల సుబ్బారావు, కొప్పుల శంకర్, వేల్పుల వెంకటేశ్వర్లు, ఇరిగినేని వెంకట నరసయ్య, గోరంట్ల కోటేశ్వరరావు, బొడ్డు సతీష్, మహమూద్ రఫీ అహ్మద్, షేక్ రెహానా భాను, సుధీర్ వర్మ, దుంపా యలమందా రెడ్డి ఎజ్రా, గురు బాబు, శంషీర్ అలీ, పిల్లి వెంకటేశ్వరరెడ్డి, పాలంకర్ రెడ్డి, వేల్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి పట్టణంలో కాంగ్రెస్ జెండాలతో ఫ్లెక్సీలతో పట్నాన్ని అందంగా అలంకరించారు దాదాపు రెండు కిలోమీటర్లు మేర పార్టీ పతాకాలంలో పాదయాత్ర నిర్వహిస్తూ తీన్మార్ డ్రమ్ములతో, బాలసంచా కాల్పులతో, డిజె సౌండ్ వందలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో సభ ర్యాలీ దిగ్విజయంగా జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సంతమాగులూరు మేజర్ న్యూస్: వర్షాకాలం ప్రారంభం అయిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా డిప్యూటీ సీఈవో బాలమ్మ ఆదేశించారు మండలంలోని పాతమాగులూరు గ్రామంలో ఆమె పర్యటించారు నీటిని క్లోరినేషన్ చేసి పంపిణీ చేయాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇందుకు సంబంధించిన చర్యలను ప్రాంతీయ వైద్యాధికారులు ఎండిఓ పంచాయితీ స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని అవసరాన్ని బట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు గ్రామాలలోని వీధులలో దోమలు ప్రబలకుండా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎండిఓ జ్యోతిర్మయి పాతమాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

## నేడు పామూరులో సహకార సంఘం కార్యాలయం ప్రారంభం




పామూరు, మేజర్ న్యూస్: పట్టణంలో నిర్మితమైన సహ కార సంఘం కార్యాలయం నేడు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుందని సహకార సంఘం చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు తెలి పారు. టిడిపి పామూరు మం డల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పలువురు నేతలు హాజరవుతున్నార న్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రైతులకు సులభమైన సేవలు అందించేం దుకు ఈ ఆధునిక కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీగిరి నిలయునికి పవిత్రాల సమర్పణ

**- శోభాయమానంగా విశేష స్నపన తిరుమంజనం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలను పురస్కరించుకుని శనివారం శ్రీగిరి నిలయునికి కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారికి దేవతామూర్తులకు పవిత్రాలను సమర్పించారు. ప్రముఖ వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలతో పాటు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం. ఏకాంత సేవ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్ తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి శ్రీవెంకటేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 10గంటలకు శ్రీవారికి విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం ఉక్త హోమం,పూర్ణాహుతి కార్యక్రమాలతో శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు ముగుస్తాయి.

## కడవకుదురులో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు పర్చూరు నియోజకవర్గ పర్చూరుపార్టీ సమన్వయకర్త గాదె మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కడవకుదురు గ్రామంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైయస్ఆర్‌సి నాయకులు గ్రామంలో ఇంటింటా పర్యటించి చంద్రబాబు నాయుడు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను, మోసాలను ఎండగట్టారు. క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వీడియో రూపంలో వివరించారు. అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చి..తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేశారని మండిపడ్డారు. అబద్ధపు హామీలతో మోసం చేసిన కూటమి పాలకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వర్ రెడ్డి, పాకనాటి వెంకట్రామయ్య, దైవాల మధు, దైవాల మస్తాన్ రెడ్డి, దైవాల వేణుగోపాల్ రెడ్డి, వడ్డే సత్యన్నారాయణ, సుబ్బారావు చౌదరి, మారెళ్ల రామకృష్ణ, కొల్లాటి ఏడుకొండలు, మార్కాపురం వెంకట రామారావు, మేడికొండ సునీల్, పాదర్తి ప్రకాష్, వాటుపల్లి ప్రసాద్, ఆసోది సూరినారాయణ రెడ్డి, గుమ్మాది ఉమాశంకర్ రెడ్డి, షేక్ మహమ్మద్,కవల మరియదాసు, వాటుపల్లి రాములు, షేక్ సైదా, పఠాన్ బాబు, షేక్ కరీముల్లా, ఎండీ హబీబుల్లా, ఏరిచర్ల బర్నాబ తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ జె.వెంకట మురళి ఆదేశాల మేరకు జిల్లాలో అధికంగా నమోదవుతున్న ప్రమాదకర సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోక కుండా పట్టణంలో అన్ని ప్రాంతాల నందు పారిశుద్ధ్యం మెరుగుదలకు సంబంధించి శనివారం పట్టణంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘు నాథరెడ్డి పర్యటించి సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతమైన 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ లోతట్టు ప్రాంతం అయినందున వర్షపు నీరు నిలిచి ఉండడం వాటివల్ల వచ్చే రోగాలు గురించి అవగాహన కల్పించారు. అక్కడ మురుగు నీటిని అప్పటికప్పుడు జె.సి.బీ సాయంతో డ్రైనేజీలోకి మళ్ళించారు. అదేవిదంగా మోటార్ల సాయంతో కూడాను నీటిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. యాంటీ లార్వాల్ పిచికారి, బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది ఉన్నారు.




# హాస్పిటల్‌ను ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్:

పట్టణంలోని కురిచేడు రోడ్‌లోని విష్టా డెంటల్ కేర్ హాస్పిటల్ దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రారంభించారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నేడు పొందూరులో మెగా మెడికల్ క్యాంపు

సీనియర్ డాక్టర్లతో వైద్య సేవలు, సలహాలు, ఉచితంగా మందులు

వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: విజ్ఞాన కేంద్రం బృందం పిలుపు




ఒంగోలు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలంలోని పొందూరు హైస్కూల్‌లో నేడు ఆదివారం ఒంగోలు ఏసియన్ హాస్పిటల్, కామ్రేడ్ పమిడి కోటయ్య – వెంకట శేషమ్మ విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా మెగా మెడికల్ క్యాంపుకు శ్రీకారం చుట్టారు. పొందూరు యువత సహకారంతో నిర్వహించే మెగా మెడికల్ క్యాంప్ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సీనియర్ డాక్టర్లు అందుబాటులో ఉంటారు. వారి చేత వైద్య సేవలు, సలహాలు పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా ఉచిత మందులు పంపిణీ ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. పొందూరు గ్రామ ప్రజలు, పరిసర ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాల్సిందిగా విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు కాట్రగడ్డ రమేష్ బాబు, ప్రతినిధులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావులు కోరారు.

# ఫ్రెంచ్ ఫ్రైస్ లాగిస్తున్నారా... మధుమేహం ముప్పు ఉంది జాగ్రత్త

- వారానికి మూడు సార్లు ఫ్రెంచ్ ఫ్రైస్ తినేవారిలో డయాబెటిస్ ముప్పు
- సుమారు 20 శాతం పెరిగే ప్రమాదమని తాజా అధ్యయనంలో వెల్లడి
- ఉడికించిన లేదా బేక్ చేసిన ఆలుగడ్డలతో ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం
- ఫ్రెంచ్ ఫ్రైస్‌కు బదులుగా తృణధాన్యాలు తీసుకుంటే మధుమేహం దూరం
- రెండు లక్షల మందిపై 30 ఏళ్లకు పైగా సాగిన హార్వర్డ్ పరిశోధన
- ఆహారంలో చిన్న మార్పులతో డయాబెటిస్‌ను నివారించవచ్చని నిపుణులు సూచన

బంగాళాదుంపలతో చేసిన వంటకాలు అంటే చాలామందికి ఇష్టం. ముఖ్యంగా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇష్టంగా తినే ఫ్రెంచ్ ఫ్రైస్ విషయంలో ఓ చేదు వార్త వెలుగులోకి వచ్చింది. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఫ్రెంచ్ ఫ్రైస్ తినేవారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఏకంగా 20 శాతం అధికంగా ఉంటుందట. ఈ మేరకు ఓ అధ్యయనం హెచ్చరించింది. అయితే, ఆలుగడ్డలను ఉడకబెట్టినా, బేక్ చేసినా లేదా మెత్తగా చేసి (మాష్డ్) తిన్నా అలాంటి ప్రమాదమేమీ ఉండదని కూడా ఈ పరిశోధన స్పష్టం చేసింది.

ప్రఖ్యాత హార్వర్డ్ టీహెచ్ చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. బీఎంజే జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం, సుమారు 2,05,000 మంది ఆహారపు అలవాట్లను 30 ఏళ్లకు పైగా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సుదీర్ఘ కాలంలో, వీరిలో 22,299 మంది డయాబెటిస్ బారిన పడినట్లు తేలింది. వారి ఆహారపు అలవాట్లను విశ్లేషించినప్పుడు, ఫ్రెంచ్ ఫ్రైస్ వినియోగానికి, మధుమేహానికి మధ్య బలమైన సంబంధం ఉన్నట్లు కనుగొన్నారు. ఈ అధ్యయనం కేవలం సమస్యను చెప్పి వదిలేయకుండా, ఒక పరిష్కారాన్ని కూడా సూచించింది. ఆహారంలో ఫ్రెంచ్ ఫ్రైస్‌కు బదులుగా తృణధాన్యాలను చేర్చుకుంటే దయా బెటిస్ ముప్పు 19 శాతం వరకు తగ్గుతుందని పరిశోధకులు లెక్కగట్టారు. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ వాల్టర్ విల్లెట్ మాట్లాడుతూ, "ప్రజారోగ్యం విషయంలో ఈ అధ్యయనం ఒక సులభమైన, శక్తివంతమైన సందేశాన్ని అందిస్తోంది. మన రోజువారీ ఆహారంలో చేసుకునే చిన్న మార్పులే టైప్ 2 డయాబెటిస్ ప్రమాదంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ముఖ్యంగా ఫ్రెంచ్ ఫ్రైస్‌ను పరిమితం చేసి, ఆరోగ్యకరమైన తృణధాన్యాలను ఎంచుకోవడం ద్వారా జనాభాలో మధుమేహం ముప్పును తగ్గించవచ్చు" అని వివరించారు.



# ఒంగోలులో మృతదేహం నవీన్‌ది కాదని పోలీసులు స్పష్టం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఒంగోలు అగ్రహారం గేటు వద్ద రెండు రోజుల క్రితం చెరువులో అనుమానాస్పద స్థితిలో లభించిన మృతదేహం ధన్యాసి నవీన్ కాదని, ప్రస్తుతం కరీంనగర్‌లో ఉన్నట్లు ఫోన్ కాల్ డీటెయిల్స్ ద్వారా కొత్తపట్నం ఎస్ఐ వేముల సుధాకర్ గుర్తించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే నెల్లూరు జిల్లా బోగోలు మండలం చినరాయునిపాలెం గ్రామానికి చెందిన ధన్యాసి నవీన్ బేల్దారి పని నిమిత్తం కరీంనగర్ జిల్లా వెళ్లి పనిచేస్తుండగా రజిత అనే యువతితో పరిచయమై స్నేహం పెంచుకొని ప్రేమగా మారి చివరకు ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. వారిద్దరికీ సంతానం లేదు. ఇటీవల నవీన్ కొత్తపట్నం మండలం మడనూరు గ్రామానికి చెందిన యువతితో ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం ఉన్నట్లు, ఆమె కోసం 28వ తేదీ మడనూరు వచ్చినట్లు యువతి బంధువులు అతనిపై చేయి చేసుకొని మందలించి దేహ శుద్ధి చేశారు. అప్పటి నుండి నవీన్ కనిపించకపోవడంతో సమాచారాన్ని తెలుసుకున్న బంధువులు గత నెల 28వ తేదీ నుండి నవీన్ కనిపించకపోవడంతో అదృశ్యమైనట్లు, తల్లి కొత్తపట్నం పోలీస్ స్టేషన్లో ఈనెల ఐదో తేదీ ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు దిశగా అడుగులు వేశారు. పోలీసులు అతని కదలికలను పరిశీలిస్తూ ఉన్నారు. ఈనెల 7వ తేదీ ఒంగోలు అగ్రహారం గేటు వద్ద ప్రక్కనగల మురికిగుంటలో శవం తేలియాడుతూ ఉండడంతో స్థానికులు ఒంగోలు తాలూకా పోలీసులకు తెలిపారు. విషయం తెలుసుకున్న కొత్తపట్నం తాలూకా పోలీసులు ఈ శవం మాట్లాడుకుని చివరకు కొత్తపట్నం ఎస్ఐ మృతదేహంపై తల్లి ఇచ్చిన ఫిర్యాదులో గుర్తులు లేకపోవడంతో ఈ మృతదేహం మాది కాదని తాలూకాకు అప్పగించారు. అయితే తల్లి బంధువులు మాత్రం మృతదేహం కుమారుడిదే అని వాదించి పోస్టుమార్టం అనంతరం ఒంగోలు కమ్మ పాలెం స్మశానవాటికలు అంత్యక్రియలు ముగించుకుని వెళ్లారు. కొత్తపట్నం ఎస్ఐ సుధాకర్ నవీన్ ఫోన్ కాల్ డీటెయిల్స్ ద్వారా కరీంనగర్ వెళ్లి నవీన్ భార్యను ప్రాథమిక విచారణ చేయరా వీడియో కాల్ చేస్తున్నారని సోషల్ మీడియా యాప్ ద్వారా మాట్లాడుతున్నారని తెలిపింది. కొత్తపట్నం ఎస్సై ముమ్మరంగా నవీన్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.

# బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకలో జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: హైద్రాబాద్ లో జరిగిన మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు అర్జున్ అనన్య రిసెప్షన్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్, నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

# యువకుడిపై హత్యాయత్నం





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సుంకరవారిపాలెం గ్రామం నందు శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో నల్లబోతుల చిన్న వెంకటేశ్వర్లు అను అతనినీ అదే గ్రామానికి చెందిన నల్లబోతుల వీరాంజనేయులు, నల్లబోతుల వెంకటేశ్వరరావు, చొప్పరపు ఏడుకొండలు కింద పడేసి కత్తితో గొంతు కోశారు. 30.05. 2024న నల్లబోతుల బ్రహ్మయ్యను క్షతగాత్రుడు నల్లబోతుల చిన్న వెంకటేశ్వర్లు ఇటుకరాయి తో కొట్టి చంపిన విషయమై, పై ముగ్గురు ఫిర్యాది నల్లబోతుల చిన్న వెంకటేశ్వర్లను చంపాలనే ఉద్దేశంతో ముద్దాయి ఇంటికి దగ్గరలోనే రోడ్డుపైన ఉన్న ఫిర్యాదిని కొట్టి కిందపడవేసి కత్తితో గొంతు కోసి, అనేక చోట్ల గాయపరిచారు. క్షతగాత్రుని చుట్టుపక్కల వారు ఒంగోలు రిమ్స్ లో చేర్చగా అక్కడి నుండి రాబడిన హాస్పటల్ స్టేట్మెంట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు.